## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం
# జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
RNI NO:APTEL16151
Save Farmers
JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:290 | గురువారం మే 21, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ప్రధానిపై రాహుల్ విమర్శలు..

### తిప్పికొట్టిన భాజపా..



- ఆర్థిక సంక్షోభ సమయంలో ప్రధాని విదేశీ పర్యటనలపై రాహుల్ గాంధీ విమర్శలు
- ఇటలీలో 'మెలోడి' చాక్లెట్లు పంచుతూ బిజీగా ఉన్నారని వ్యాఖ్యలు
- ఇది నాయకత్వం కాదు.. కేవలం జిమ్మిక్కు మాత్రమేనని ఆరోపణ
- మోదీ చెప్పే పొదుపు చర్యలను ఆయనే పాటించడం లేదని విమర్శ
- పశ్చిమాసియా సంక్షోభంతో గ్యాస్, ఇంధనం, ఎరువుల సరఫరాపై ఆందోళన
- రాహుల్ వ్యాఖ్యలను ఖండించిన భాజపా నేత షెహజాద్ పూనావాలా
- పాక్ ప్రభావంతోనే రాహుల్ మాట్లాడుతున్నారని భాజపా ఆరోపణ

## తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపం..

### పిడుగురాళ్లలో 47.6, నిర్మల్‌లో 46.5 డిగ్రీలు

- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. తెలంగాణలో 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలో 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.
- అత్యధికంగా ఏపీలో పిడుగురాళ్లలో 47.6, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఏపీలో కంకిపాడు (కృష్ణా), నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.
- తెలంగాణలో హనుమకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

2లో




| ఏపీలో అత్యధిక ఉష్ణోగ్రతలు | |
|---|---|
| పిడుగురాళ్ల (గుంటూరు) | 47.6°C |
| కంకిపాడు (కృష్ణా) | 46.1°C |
| నందనమారెళ్ల (మార్కాపురం) | 46.1°C |
| తణుకు (పశ్చిమ గోదావరి) | 46.0°C |

| తెలంగాణలో అత్యధిక ఉష్ణోగ్రతలు | |
|---|---|
| నిర్మల్ | 46.5°C |
| హనుమకొండ | 46.4°C |
| జగిత్యాల | 46.3°C |
| ఆదిలాబాద్ | 46.2°C |

**విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక**
రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుంది. జాగ్రత్తలు తప్పనిసరి.

తగినంత నీరు తాగండి | మధ్యాహ్నం పూట బయటకు వెళ్లవద్దు | తల కప్పుకోవాలి, రక్షణగా ఉండాలి | చెట్ల నీడలో ఉండండి

## గంగమాంబను దర్శించుకున్న సీఎం చంద్రబాబు దంపతులు



చిత్తూరు జిల్లా కుప్పం శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా ఉండవల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా తుమ్మిసి హెలిప్యాడ్‌కు వచ్చిన సీఎం.. కడపల్లెలోని ఆయన స్వగృహానికి చేరుకున్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయానికి చేరుకున్న సీఎంకు.. అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జాతర సందర్భంగా అమ్మవారికి కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలను సమర్పించి.. ప్రత్యేకపూజలు చేశారు.

పేజీ 2లో ▶

## విద్యారంగంలో పెట్టుబడులకు FRBM మినహాయింపు ఇవ్వండి:



2లో

## మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం:

### డిప్యూటీ సీఎం పవన్



అమరావతి: ఆర్థిక ఇబ్బందులున్నా మత్స్యకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం రెండో ఏడాది కూడా వేట నిషేధ సమయంలో ఇచ్చే ఆర్థిక భృతిని విడుదల చేసిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మత్స్యకారుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనంగా అభివర్ణించారు.

పేజీ 2లో ▶

## 'చిన్ననాటి రోజులు గుర్తొచ్చాయ్'..

## రోడ్డు పక్కన ఆగి తాటి ముంజలు తిని..

- ప్రజలతో మమేకమైన సీఎం చంద్రబాబు
- రోడ్డు పక్కన అమ్ముతున్న తాటి ముంజలు రుచి చూశారు
- 'నాడు ఇలాగే తినే ఎంతో ఆనందించేవాళ్లం' అన్న సీఎం
- వెంటనే అధికారుల సైతం తాటి ముంజలు రుచి చూశారు



కుప్పం: చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు(జష్ఘుఅనతీఘుఎఘుఎబ), భువనేశ్వరి దంపతులు.. మార్గంమధ్యలో రోడ్డుపక్కన ఆగి తాటిముంజలు తిన్నారు. కుప్పంలో ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరకు వెళ్లి పట్టువస్త్రాలు సమర్పించిన తర్వాత తిరుగు ప్రయాణంలో తంజమ్మకొట్టాలు వద్ద కల్లు గీత కార్మికులు తాటి ముంజలు తీస్తుండటాన్ని గమనించి ఆగారు. దీనికి సంబంధించిన ఫొటోలను చంద్రబాబు, భువనేశ్వరి సోషల్ మీడియాలో షేర్ చేశారు.

పేజీ 2లో ▶





## ఆలయ కోనేరులో పడి ముగ్గురు చిన్నారుల మృతి



మేడిపల్లి: తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లోని శివగంగ ఆలయ కోనేరులో ప్రమాదవశాత్తు పడి ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. వీరిలో ఇద్దరు బాలురు, ఒక బాలిక ఉన్నారు. మృతులను కొండాపూర్ గ్రామానికి చెందిన అడ్లగట్ట శేఖర్ కుమారుడు శరవింద్ శివ (7), శేఖర్ తోడల్లుడు రాజేంద్ర ప్రసాద్ కుమారుడు మన్విత్ సాయి (11), కుమార్తె మనస్విని (8)గా గుర్తించారు.

పేజీ 2లో ▶



## విచారణకు సహకరించాలనే నా కుమారుడిని అప్పగించా:

- భాజపాలో ప్రతి కార్యకర్త సుశిక్షితుడేనని బండి సంజయ్ వ్యాఖ్యలు
- పార్టీ కార్యకర్తలకు భాజపాపై అపారమైన కమిట్‌మెంట్ ఉందన్నారు
- చనిపోయిన తర్వాత కూడా భాజపా జెండా కప్పాలని కోరుకుంటారని వ్యాఖ్య
- తనపై ఇతర పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపణ

2లో

## మెట్రోకు సూత్రప్రాయ అంగీకారానికి కేంద్రానికి అభ్యంతరం లేదు: కిషన్‌రెడ్డి



2లో

# కొత్త ప్రపంచానికి భారత్ ఇటలీ బాట

భారత్--ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు కీలక మలుపులో నిలిచిన తరుణమిది. స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు, భవిష్యత్తుపై సంయుక్త ఆశావహ దృక్పథం ప్రాతిపదికన ఇటీవలి కాలంలో ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా అవి రూపాంతరం చెందాయి.అంతర్జాతీయ వ్యవస్థ ప్రగాఢ మార్పులకు లోనవుతున్న ప్రస్తుత సందర్భంలో అత్యున్నత రాజకీయ, సంస్థాగత స్థాయిలలో క్రమబద్ధ ఆదానప్రదానాలు రెండు దేశాల భాగస్వామ్యాన్ని నిర్దేశిస్తున్నాయి. ప్రస్తుత 21వ శతాబ్దంలో ఆయా దేశాల ఆవిష్కరణ సామర్థ్యం, ఇంధన పరివర్తన నిర్వహణ, వ్యూహాత్మక సార్వభౌమత్వ బలోపేతం తదితరాలు ప్రజా శ్రేయస్సు, జాతీయ భద్రత వంటి అంశాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ విషయంలో మా ఉమ్మడి అవగాహనను రెండు దేశాల మధ్య సహకారం ప్రస్ఫుటం చేస్తోంది. ఈ దిశగా కొత్త పరస్పర పూరక బలాల ఏకీకరణ సహా ద్వైపాక్షిక బంధాన్ని మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దడంపై మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం. అంతర్జాతీయ స్థాయి సూపర్ కంప్యూటర్ల తయారీ నైపుణ్యంతో పారిశ్రామిక కూడలిగా ప్రపంచంలో ఇటలీకి ప్రముఖ స్థానం ఉంది. అదేవిధంగా 100కు పైగా యూనికార్న్ సంస్థలు సహా 2,00,000 అంకుర సంస్థలతో భారత్ శరవేగంగా ఆర్థికవృద్ధిని సాధిస్తోంది. దీంతోపాటు ఇంజనీరింగ్ ప్రతిభ--విస్తృతి, ఆవిష్కరణ--వ్యవస్థాపనావరణ వ్యవస్థలను కలిగి ఉంది. రెండు దేశాలకుగల ఈ సామర్థ్యాల మధ్య శక్తిమంతమైన సమన్వయ సాధన లక్ష్యాన్ని మేము నిర్దేశించుకున్నాం. ఇది మా పారిశ్రామిక బలాలను పరస్పరం బలోపేతం చేసుకునే విలువల వ్యవస్థను సంయుక్తంగా సృష్టిస్తుంది.ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు ఇనుమడించేందుకు ఐరోపా సమాఖ్య--భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) బాటలు వేస్తుంది. రక్షణ--ఏరోస్పేస్, కాలుష్య రహిత సాంకేతికతలు, యంత్రాలు, ఆటోమోటివ్ విడిభాగాలు, రసాయన--ఔషధ, జౌళి, వ్యవసాయ--ఆహార, పర్యాటకం సహా మరిన్ని రంగాలపై 'ఎఫ్‌టీఏ' దృష్టి సారిస్తుంది. తద్వారా 2029 నాటికి ఇటలీ--భారత్ మధ్య నిర్దేశిత 20 బిలియన్ యూరోల వాణిజ్య లక్ష్యాన్ని చేరడంతో సరిపెట్టకుండా దాన్ని అధిగమించాలన్నది మా ఆకాంక్ష.'మేడ్ ఇన్ ఇటలీ' అనేది అంతర్జాతీయంగా అత్యుత్తమ నాణ్యతకు పర్యాయ పదబంధం. ఇప్పుడిది 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమ నిర్దేశిత ఉన్నత నాణ్యత లక్ష్యంతో సహజ సమన్వయం ఏర్పరుచుకుంటుంది. ఈ నేపథ్యంలో భారత్ కోసం ఉత్పాదన దిశగా ఇటలీ వ్యాపార సంస్థలలో ఆసక్తి పెరుగుతోంది. మరోవైపు ఇటలీలో భారత పరిశ్రమల సంఖ్య కూడా పెరగడం (ప్రస్తుతం రెండువైపులా వీటి సంఖ్య 1000కి పైగానే) మా సరఫరా వ్యవస్థల ఏకీకరణను బలోపేతం చేసే సానుకూల సంకేతం.మా భాగస్వామ్యానికి సాంకేతిక ఆవిష్కరణలే పునాది. కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్, అత్యాధునిక తయారీ, కీలక ఖనిజాలు, డిజిటల్ సదుపాయాలు వంటి రంగాల్లో నేటి పురోగమన వేగం రాబోయే దశాబ్దాల్లో సాంకేతిక విప్లవంగా రూపుదిద్దుకోగలదు. ఈ క్రమంలో చైతన్యవంతమైన భారత ఆవిష్కరణావరణ వ్యవస్థ, అత్యంత నైపుణ్యంగల వృత్తి నిపుణుల వనరులు, ఇటలీకిగల నవనవీన పారిశ్రామిక సామర్థ్యం మేళవింపుతో పైన పేర్కొన్న రంగాలన్నిటా మా సహకారం వ్యూహాత్మకంగా రూపొందుతుంది. రెండు దేశాల్లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థల మధ్య పెరుగుతున్న భాగస్వామ్యం ఈ పరిణామశీలతకు ఇతోధికంగా తోడ్పడుతుంది. ఇక భారత సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఇప్పటికే అనేక దేశాల్లో, ముఖ్యంగా వర్ధమాన ఆర్థిక వ్యవస్థలలో సానుకూల స్పందన లభిస్తోంది.కృత్రిమ మేధ రంగం.. మా రెండు దేశాలతోపాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇప్పటికే తనదైన ముద్ర వేసింది. ఈ ఆధునిక సాంకేతికత పురోగమనం బాధ్యతాయుతంగా, మానవాళి కేంద్రితంగా కొనసాగేలా చూడటంలో భారత్, ఇటలీ కృషి చేస్తున్నాయి. ఈ దృక్కోణంతో 'ఏఐ'ని సార్వజనీన ప్రగతికి.. ప్రత్యేకించి వర్ధమాన దేశాలకు ఒక శక్తిమంతమైన సాధనంగా మేం పరిగణిస్తున్నాం. సాంకేతికత పరిజ్ఞానాలను మానవాళి కేంద్రితంగా ఉంచేందుకు 'మానవ్' పేరిట భారత్ ఒక దార్శనిక విధానం అనుసరిస్తోంది. అదేవిధంగా మానవతావాద సంప్రదాయంలో పాదుకున్న మానవ--కేంద్రక 'అల్గార్--ఎథిక్స్'ను ప్రోత్సహించడంలో ఇటలీ ముందంజ వేసింది. ఈ రెండు దృక్కోణాలు ప్రాతిపదికగా కృత్రిమ మేధ పరిజ్ఞానం సామాజిక సాధికారతను ఉత్తేజితం చేయాలన్నది మా భాగస్వామ్యం నిర్దేశించుకున్న లక్ష్యం. ఈ దిశగా భారత డిజిటల్ స్థాయిని, ఇటలీ నైతిక-- పారిశ్రామిక నైపుణ్యాన్ని మేళవిస్తూ సాంకేతిక పరిజ్ఞానం మానవాళి ఔన్నత్యానికి సేవలందించేలా భరోసా ఇవ్వడమే మా విధానం.డిజిటల్ సహకారం, సామర్థ్య వికాసం, పటిష్ఠ సైబర్ మౌలిక సదుపాయాల కల్పనలో ఉత్తమ విధానాల ఆదానప్రదానం ద్వారా ప్రతి దేశం 'ఏఐ'ని తీర్చిదిద్దుకోవాలన్నది మా నిశ్చితాభిప్రాయం. తదనుగుణంగా ప్రయోజనం పొందగలిగే సార్వత్రిక, విశ్వసనీయ, సమాన అవకాశాలుగల డిజిటల్ ప్రపంచ సృష్టి మా ధ్యేయం. ఇటలీ జీ7 అధ్యక్షతకు, న్యూఢిల్లీలో నిర్వహించిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్--2026' సత్ఫలితాలకు మూలం ఈ సంయుక్త దృక్పథమే. కృత్రిమ మేధను మానవాళి కోసం.. మానవ మేధ సృష్టించిన ఉపకరణంగా మాత్రమే భావించాలి. అంటే-- ఆధునిక సాంకేతికత వ్యక్తులకు స్థానభ్రంశం కలిగించదని లేదా వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించదని, ప్రజల వాక్స్వాతంత్ర్యాన్ని లేదా ప్రజాస్వామ్య ప్రక్రియలను తారుమారు చేయదని ప్రస్ఫుటం చేయడమే.అంతరిక్ష పరిశోధన, ఉపగ్రహ సాంకేతికతలలో భారత్ ఇప్పటికే అద్భుత ప్రగతి సాధించింది. ఇప్పుడిక ఇటలీ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ నైపుణ్యం తోడ్పాటుతో సంయుక్త కార్యక్రమాలు చేపట్టడం సహా భావితరం సాంకేతిక పరిజ్ఞానాల రూపకల్పనకు గణనీయ అవకాశాలు అందివస్తాయి. ప్రపంచ దేశాల శ్రేయస్సుకు భరోసా లభించాలంటే జాతీయ భద్రత--స్థిరత్వం అత్యావశ్యకం. కాబట్టే రక్షణ--భద్రత, వ్యూహాత్మక సాంకేతికతలు వంటి రంగాల్లో సహకార బలోపేతానికి ఇటలీ, భారత్ సంకల్పించాయి. కీలక సముద్ర మార్గాల భద్రతకు భరోసాతోపాటు ఉగ్రవాదం, అంతర్జాతీయ నేర నెట్‌వర్క్‌లు, మాదకద్రవ్యాల దొంగ రవాణా, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా వంటి ముప్పులను ఎదుర్కొనగల సామర్థ్యాన్ని పటిష్ఠం చేయడంలో ఈ సహకారం దోహదం చేస్తుంది.మా భాగస్వామ్యానికి ఇంధన రంగం మరో మూలస్తంభం. వైవిధ్యభరిత ఇంధన వనరుల దిశగా ప్రపంచ ప్రస్థానంలో ఆవిష్కరణ, పెట్టుబడులు, సహకారం అత్యావశ్యకాలు. ఈ నేపథ్యంలో పునరుత్పాదక ఇంధనాల నుంచి హైడ్రోజన్ సాంకేతికతల దాకా.. స్మార్ట్ గ్రిడ్‌ల నుంచి పునరుత్థాన మౌలిక సదుపాయాల వరకూ భారత్ --ఇటలీ ఇప్పటికే సహకారం కొనసాగిస్తున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతుల కూడలిగా మారడం కోసం భారత్ కృషి ఫలితంగా మా భాగస్వామ్యానికి అసాధారణ సామర్థ్యం సమకూరుతోంది. పునరుత్పాదక మౌలిక సదుపాయాల కల్పనలో ఇటలీకిగల అత్యాధునిక సాంకేతికతతోపాటు ఐరోపాకు ఇంధన ముఖద్వారంగా దాని వ్యూహాత్మక పాత్రకు ఇది సంపూర్ణంగా తోడ్పడుతుంది. ఈ నేపథ్యంలో భారత్ నేతృత్వాన ఏర్పడిన అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ), విపత్తు పునరుత్థాన మౌలిక సదుపాయాల కూటమి (సీడీఆర్ఐ), అంతర్జాతీయ జీవఇంధన కూటమి (జీబీఏ) వంటి సంకీర్ణ సంస్థల కృషిలో ఇతర దేశాలతోపాటు మా సహకారం కూడా కీలకం.భౌతిక, డిజిటల్, మానవ అనుసంధానమే మా భాగస్వామ్యాన్ని మరింతగా పెనవేసిన సూత్రం. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు కీలక కేంద్రాలైన ఇండో--పసిఫిక్, మధ్యధరా ప్రాంతాల నడిబొడ్డున భారత్, ఇటలీ ఉన్నాయి. కాబట్టి, ఈ ప్రాంతాలను వేర్వేరు పరిధులుగా కాకుండా అంతకంతకూ పరస్పర సంధానితం అవుతున్న ప్రదేశాలుగా పరిగణించాలి. వాస్తవానికి.. హిందూ మహాసముద్రాన్ని ఐరోపాతో ముడిపెట్టే వాణిజ్య, సాంకేతిక, ఇంధన, డేటా సహా సమాలోచనలకు కీలక మార్గమైన భారత--మధ్యధరా ప్రాంతం ఆవిర్భావానికి మా రెండు దేశాలే ప్రత్యక్ష సాక్షులు. సరిగ్గా ఈ పరస్పర సంధాన క్రమంలోనే మన స్నేహబంధం సహజ రీతిలో ఒక ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా పరిఢవిల్లుతూ-- రెండు ఖండాలను కలిపి, కొత్త ప్రపంచ గమనానికి రూపుదిద్దుతుంది.ఈ పరిస్థితుల నడుమ ఆధునిక రవాణా, మౌలిక సదుపాయాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లు, ఇంధన వ్యవస్థలు, పటిష్ఠ సరఫరా వ్యవస్థలతో మన ప్రాంతాలను అనుసంధానించడమే లక్ష్యంగా పెట్టుకున్న దార్శనికతకు భారత్--మధ్యప్రాచ్య--ఐరోపా ఆర్థిక కారిడార్ (ఐఎంఈసీ) ఒక ప్రతీక. ఈ దృక్కోణానికి వాస్తవికతను ఆపాదించడంలో ఇతర భాగస్వాములతో సమష్టిగా కృషి చేసేందుకు భారత్, ఇటలీల నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయి.మాకెదురయ్యే ఉమ్మడి సవాళ్ల పరిష్కారంలో రెండు దేశాల మధ్యగల ప్రగాఢ భాగస్వామ్యం, శాశ్వత సాంస్కృతిక సంబంధాలను సద్వినియోగం చేసుకుంటాం. భారతీయ సంస్కృతి ప్రబోధించే 'ధర్మం' అనే ఉదాత్త భావన మా

# విద్యారంగంలో పెట్టుబడులకు FRBM మినహాయింపు ఇవ్వండి:

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం కోరారు.

సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్‌ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

# విచారణకు సహకరించాలనే నా కుమారుడిని అప్పగించా:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భాజపా లో ప్రతిఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను చివరి కోరిక ఏంటని అడిగితే.. చనిపోయిన తర్వాత భాజపా జెండా కప్పాలని కోరుకుంటారని చెప్పారు. తాను ఎలాంటి వాడినో కార్యకర్తలకు తెలుసన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో సంజయ్ మాట్లాడారు.

బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా సంజయ్ స్పందిస్తూ.. "కేసీఆర్ పార్టీకి లోక్‌సభలో ఒక్క ఎంపీ లేరు. ఫామ్‌హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది.. ఆ కుటుంబ పాలనను అంతం చేసింది మేమే. అందుకే మాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కేటీఆర్ ఫేక్ సోషల్ మీడియా ఫ్యాక్టరీ నడుపుతున్నారు. కన్నకొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా? విచారణకు సహకరించాలనే నా కుమారుడిని అప్పగించా." అని బండి సంజయ్ అన్నారు.

# మెట్రోకు సూత్రప్రాయ అంగీకారానికి కేంద్రానికి అభ్యంతరం లేదు: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమై హైదరాబాద్‌లో కొనసాగుతున్న వివిధ కీలక ప్రాజెక్టులపై చర్చించినట్టు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మూసీనది పారిశుద్ధ్యానికి సంబంధించిన అంశంపై కీలక వివరాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకంలో భాగంగా.. మూసీనదిలో కలుస్తున్న మురుగు నీటిని శుద్ధి చేసేందుకు మొత్తం 39 సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల మొత్తం వ్యయం రూ.3,975 కోట్లని పేర్కొన్నారు."నగరంలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, ప్రజారవాణాపై చర్చించాం. హైదరాబాద్ మెట్రో రెండో దశ డీపీఆర్ అందిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఖట్టర్ చెప్పారు. మెట్రోకు సూత్రప్రాయ అంగీకారానికి కేంద్రానికి అభ్యంతరం లేదు. కేంద్ర, రాష్ట్రాలు చెరో సగం ఖర్చుతో ముందుకెళ్లేందుకు సిద్ధం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 162 కిలోమీటర్ల మేర మెట్రో రెండోదశ విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించిందని, దానిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తదుపరి చర్యలు చేపడుతుందని ఖట్టర్ చెప్పారు. ఇక 39 ఎస్‌టీపీల ద్వారా రోజుకు 972 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసే సామర్థ్యం ఉందన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోందని మనోహర్ లాల్ ఖట్టర్ స్పష్టం చేశారు. వారికి హైదరాబాద్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశా" అని కిషన్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# 59 ఏళ్ల తర్వాత.. తమిళనాడు మంత్రివర్గంలో కాంగ్రెస్

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకోనుంది. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో కాంగ్రెస్ భాగస్వామ్యం కానుంది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, పీ విశ్వనాథన్‌లు గురువారం మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలిపినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. 59 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తమిళనాడు మంత్రివర్గంలో కాంగ్రెస్ చేరడం చరిత్రాత్మక ఘట్టమన్నారు.తమిళనాడులో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో (ూాంంవఎఎత్రీఎ జుశ్రీవఖ్లిఅశీఅం) డీఎంకే నేతృత్వంలోని కూటమి నుంచి పోటీ చేసిన కాంగ్రెస్.. ఐదు స్థానాల్లో విజయం సాధించింది. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ టీవీకేకు లభించకపోవడంతో.. తాము మద్దతు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. డీఎంకే నుంచి బయటకు వచ్చి టీవీకే ప్రభుత్వానికి మద్దతు ఇచ్చింది. ఈ క్రమంలో విజయ్ మంత్రివర్గంలో తాజాగా రెండు బెర్తులను ఖరారు చేసుకుంది.



# పూరీ రథాల తయారీలో.. 70 రకాల మేకులు

పూరీ: విశ్వప్రసిద్ధ పూరీ జగన్నాథుని రథయాత్ర సమీపిస్తున్న నేపథ్యంలో మూడు రథాల తయారీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఒక్కో రథంలో 70 రకాలకుపైగా ఇనుప మేకులను ఉపయోగిస్తారట. మొత్తం నాలుగు టన్నులకుపైగా మేకులు, ఇతర విడిభాగాలు అవసరమవుతాయట. వీటిని జగన్నాథ ఆలయ సమీపంలోని దోలవేది వద్ద ఓఝా సేవకులు (కమ్మరులు) తయారు చేస్తారు. 52 రోజుల పాటు నిరంతరాయంగా వీటి తయారీలో నిమగ్నమవుతారు."మూడు అంగుళాల నుంచి నాలుగు అడుగుల వరకు పొడవు ఉండే 70 రకాలకుపైగా మేకులను తయారు చేస్తాం. పరిమాణం, వినియోగాన్ని బట్టి వాటికి వేర్వేరు పేర్లు ఉంటాయి. అత్యంత చిన్నదానిని 'గొడిసాల్' అని పిలుస్తారు. ఇది మూడు అంగుళాల పొడవు ఉంటుంది. నాలుగు అడుగులు ఉండే అత్యంత పెద్ద మేకును 'జంగ' అంటారు. ఆరా కాంటా, పందరీ కాంటా, టాగా కాంటా ఇలా రకరకాల మేకులు ఉంటాయి" అని మహరణ సేవాయత్‌లలో ఒకరైన అర్జున్ మహారాణా తెలిపారు. ఈ ఏడాది జులై 16న రథయాత్ర ప్రారంభం కానుంది.



# ప్రధానిపై రాహుల్ విమర్శలు..

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ ఐరోపా దేశాల పర్యటనలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్థిక సంక్షోభం వల్ల దేశ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రధాని మాత్రం ఇటలీలో చాక్లెట్లు పంచుతూ బిజీగా ఉన్నారని దుయ్యబట్టారు. ఇటువంటి చర్యలు నాయకత్వం అనిపించుకోవని..ఓ జిమ్మిక్కు మాత్రమేనని అన్నారు. ప్రధాని మోదీ పిలుపునిచ్చిన పొదుపు చర్యలను ఆయనే పాటించడం లేదని విమర్శించారు. పశ్చిమాసియా సంక్షోభం ఇలాగే కొనసాగితే దేశంలో గ్యాస్, ఎరువులు, ఇంధనాల సరఫరా పూర్తిగా ఆగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో భాగంగా ఇటలీ వెళ్లిన మోదీ ఆ దేశ ప్రధాని మెలోనికి 'మెలోడి' చాక్లెట్లు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

పాక్ చేతిలో కీలుబొమ్మగా రాహుల్...

ప్రధానిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భాజపా అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా తిప్పికొట్టారు. ఆయన చేసే వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని..అక్కడి నేతలు చెప్పినట్లుగా ఆయన మాట్లాడతారని విమర్శించారు. ప్రధానిని అగౌరవపరచడం అతనికి అలవాటుగా మారిపోయిందన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపం.. పిడుగురాళ్లలో 47.6, నిర్మల్‌లో 46.5 డిగ్రీలు

మొదటిపేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపం.. పిడుగురాళ్లలో 47.6, నిర్మల్‌లో 46.5 డిగ్రీలు

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. తెలంగాణలో 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా ఏపీలోని పిడుగురాళ్లలో 47.6, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఏపీలోని కంకిపాడు (కృష్ణా), నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. తెలంగాణలోని హనుమకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

## 'చిన్ననాటి రోజులు గుర్తొచ్చాయ్'..

# రోడ్డు పక్కన ఆగి తాటి ముంజలు తిని..

మొదటిపేజీ తరువాయి

"కల్తీ లేదు.. కార్బైడ్ లేదు. పురుగు మందుల గోల లేదు. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్క ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది. మన గ్రామీణ ఆహార ఉత్పత్తులకు మించింది ఏముంటుంది!"అని చంద్రబాబు పేర్కొన్నారు. "తాజా తాటి ముంజలను రుచి చూశాం. చిన్ననాటి రోజులు గుర్తొచ్చాయ్. కల్లుగీత కార్మికులతో కాసేపు మాట్లాడి వారి వృత్తి సమస్యలు, కుటుంబ పరిస్థితులను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు" అని భువనేశ్వరి తెలిపారు.

# మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం:



మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం రూ.10 వేలు మాత్రమే ఇవ్వగా, కూటమి ప్రభుత్వం రెట్టింపు చేసి రూ.20వేలు ఇస్తోందన్నారు. ఈ పథకం కోసం ప్రభుత్వం మొత్తం రూ.262 కోట్లు వ్యయం చేస్తోందని... 1.30 లక్షల మంది మత్స్యకారులకు లబ్ధి జరుగుతోందని తెలిపారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో 6,897 మంది లబ్ధిదారులకు రూ.13.79 కోట్లు అందిస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారుల వలసలను తగ్గించి, తీరప్రాంతాల్లో వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కాకినాడ జిల్లాలోని 119 కిలోమీటర్ల కోస్తా తీరం పరిధిలో ఉన్న 23 ల్యాండింగ్ సెంటర్లు, 51 మత్స్యకార గ్రామాల ప్రజలకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు ఆసరాగా నిలుస్తున్నాయని తెలిపారు.

# ఆలయ కోనేరులో పడి ముగ్గురు చిన్నారుల మృతి

మొదటిపేజీ తరువాయి

కుటుంబసభ్యులతో కలిసి వచ్చిన చిన్నారులు.. వారు మొక్కు తీర్చుకున్న సమయంలో కోనేరులో ఆడుతూ ప్రమాదవశాత్తు పడిపోయారు.

నదిలో స్నానానికి వెళ్లి ఇద్దరు గల్లంతు

మరోవైపు ఏపీలోని శ్రీకాకుళం జిల్లా పరిధిలోని నాగావళి నదిలో స్నానానికి వెళ్లి ఇద్దరు బాలురు గల్లంతయ్యారు. పెద్దగనగళ్లవానిపేట వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. శ్రీకాకుళం గుడివీధికి చెందిన ముగ్గురు పదోతరగతి విద్యార్థులు స్నానానికి వెళ్లారు. వీరిలో సాయితారక్ (15), లీలా కృష్ణ (15) గల్లంతు కాగా.. మణికంఠ క్షేమంగా బయటపడ్డాడు.

# వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గశీ ఇంచార్జ్ కంద్లే శ్రవణ్ కుమార్**

మే 20 మంచిర్యాల జిల్ల జన్నారం మండలం లోని చింతగూడ పీఏసీఎస్ ఐకేపీ సెంటర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ బుధవారం రోజున చింతగూడ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు పి. చంద్రయ్య ఆకస్మికంగా తనిఖీచేసారు గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి గ్రామ సర్పంచ్ సుతారి సుమలత వినయ్ కుమార్ అడిషనల్ కలెక్టర్ కి వివరించారు హమాలీల కొరత కారణంతో ధాన్యం కొనుగోలులో జరుగుతున్న ఆలస్యంపట్ల సంబంధిత సిబ్బందిపై అడిషనల్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. చుట్టుపక్కల హమాలీలను రప్పించైనా త్వరగా రైతుల ధాన్యం సేకరించాలని అధికారులను ఆదేశించారు. చింతగూడలో హమాలీల సమస్యలను పరిష్కరించాలని అసిస్టెంట్ లేబర్ అధికారికి ఫోన్ చేసి సూచించారు అనంతరం చింతగూడ గ్రామ





దేవత శ్రీ లక్ష్మీ దేవి ఆలయాన్ని అడిషనల్ కలెక్టర్ దర్శించుకున్నారు గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసిన లబ్దిదారురాలు బిస్కుల రాణి ఇంటికి వెళ్లి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా లబ్దిదారురాలు కృతజ్ఞతతో శాలువా కప్పి అడిషనల్ కలెక్టర్ ని సన్మానించారు పర్యటన సందర్భంగా చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ గ్రామంలో సంక్షేమ పథకాల అమలు గురించి, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తీరు గురించి, రేషన్ బియ్యం పంపిణీ గురించి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల రిజల్ట్స్ గురించి గ్రామ సర్పంచ్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు

ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధి గురించి సమన్వయంతో కృషి చేస్తున్న గ్రామపంచాయతీ నూతన పాలకమండలిని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు పి. చంద్రయ్య అభినందించారు. గ్రామ సర్పంచ్ సుతారి సుమలత వినయ్ కుమార్ సెక్రెటరీ కల్లెం రాజన్న వార్డు సభ్యులు మేకల అక్షయ్ కుమార్ ఆరె శ్రీనివాస్, ఐతే శ్రీనివాస్ అడిషనల్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బక్కయ్య ఎంపీడీవో ఉమర్ షరీఫ్ ఆర్ఐ భానుచందర్ ఏఎంసీ ఛైర్మన్ లక్ష్మీనారాయణ పీఏసీఎస్ ఛైర్మన్ నాసాని రాజన్న సీఈవో రాజన్న మాజీ సర్పంచ్ ఆరె శిరీష్ పీఏసీఎస్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# డీడీఎన్ అర్చకుల సేవలకు ప్రభుత్వ గౌరవం.

## శీఘ్ర దర్శన ప్రభుత్వ ఉత్తర్వులపై హర్షం

## ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల డి.డి.ఎన్.ఎస్ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి

**ఎల్కతుర్తి, మే 20(జనసముద్రం)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ధూప దీప నైవేద్య (డీడీఎన్) అర్చకులకు ప్రధాన దేవాలయాల్లో శీఘ్ర దర్శనం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై అర్చక వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు హనుమకొండ సహాయ కమీషనర్ రాముల సునీతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.డీడీఎన్ అర్చకులకు శీఘ్ర దర్శనం కల్పించడం ద్వారా రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో వేగంగా దర్శనం చేసుకునే అవకాశం కలిగిందని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా డీడీఎన్ పథకం కింద పనిచేసే అర్చకులు ఇతర ఆలయాలకు



వెళ్లినప్పుడు సాధారణ భక్తులతో పాటు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, దీనివల్ల వారు నిర్వహిస్తున్న ఆలయాల్లో నిత్య పూజా కార్యక్రమాలకు అంతరాయం కలుగుతోందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రత్యేక క్యూలైన్ల ద్వారా త్వరితగతిన దర్శనం పూర్తి చేసుకుని తిరిగి తమ ఆలయాలకు చేరుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. దీంతో ధూప దీప నైవేద్య పథకం అమలు మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు.దేవాదాయ శాఖ విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా డీడీఎన్ అర్చకులకు ఈ సౌకర్యం వర్తించనుంది. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 458 మంది డీడీఎన్ అర్చకులు ఉన్నట్లు సమాచారం.ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల డి.డి.ఎన్.ఎస్ అర్చకుల తరఫున మంత్రి కొండా సురేఖ, కమిషనర్ హనుమంతరావు, హనుమకొండ జిల్లా సహాయ కమీషనర్ రామల సునీతలకు సదానిరంజన్ సిద్ధాంతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భద్రాచలం నియోజకవర్గం లో 179 పోలింగ్ స్టేషన్ పరిధిలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల, రెవెన్యూ సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసిన భద్రాచలం సబ్ కలెక్టర్, భద్రాచలం నియోజకవర్గం ఎన్నికల అధికారి మృనాల్ శ్రేష్ట.

**జనసముద్రం న్యూస్ మే 20 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు భద్రాచలం (119 ఎస్టి) నియోజకవర్గంలోని సర్ (ఎస్ ఐ ఆర్) ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణకు రాజకీయ ప్రజాప్రతినిధులు బి ఎల్ ఏ లను త్వరితగతిన అపాయింట్ చేసి సంబంధిత బి ఎల్ వో లకు ఓటర్ సవరణ జాబిత ప్రక్రియ పూర్తి చేయడానికి సహకరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మరియు భద్రాచలం నియోజకవర్గం సహాయ ఎన్నికల అధికారి మృణాల్ శ్రేష్ట అన్నారు.

బుధవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశం మందిరంలో భద్రాచలం నియోజకవర్గంలోన 179 పోలింగ్ స్టేషన్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు రెవెన్యూ సిబ్బందితో ఓటర్ సవరణ మరియు మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో ఎస్ ఐ



ఆర్ సంబంధిత రాజకీయ నాయకుల ప్రజా ప్రతినిధులతో కలిసి సంబంధిత బిఎల్వోలు పోలింగ్ స్టేషన్ పరిధిలో ఈనెల 15 నుండి 22 వరకు ఎస్ ఐ ఆర్ ఇంటింటి సర్వే ప్రక్రియ ప్రారంభమైనందున ఈ నెల 24న బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి ఫారాలను పంపిణీ చేయడానికి వెళుతున్నందున సంబంధిత రాజకీయ ప్రజా ప్రతినిధులు మీ తరఫున ప్రత్యేకంగా బిఎల్ఏ ను అపాయింట్ చేసి సర్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణకు బి ఎల్ వో లకు సహకరించే విధంగా చూడాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లోని ప్రజలకు బి ఎల్ వో, బి ఎల్ ఎ ల పేరు, మొబైల్ నెంబర్, పోలీస్ స్టేషన్ వివరాలు తెలిసేలా సంబంధిత రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని, బి ఎల్ ఓ మరియు బిఎల్ఎ లు ఇద్దరూ కలిసి నియోజకవర్గంలో ఉన్న ప్రముఖుల పేర్లు కూడా ఓటర్ జాబితాలో నమోదు చేయాలని, ఫారం-6,7,8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి మరణించిన ఓటర్ల వివరాలను ధ్రువీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని ఆయన అన్నారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి రికార్డులను తయారు చేయాలని అన్నారు. ఈ ప్రక్రియ జూన్ 24 నుండి జూలై 25 వరకు చేపట్టి బిఎల్వోలు ఇంటింటికి సర్వే నిర్వహించి ఎన్యురేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరించి సమగ్ర ఓటర్ జాబితా పూర్తి అయ్యేలా చూడాలని ఆయన అన్నారు.

కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఎలక్షన్ డిటి శ్రీమతి వినయశీల మరియు వివిధ పార్టీల ప్రతినిధులు, వివిధ రెవెన్యూ కార్యాలయాల డిటిలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కెమిస్టుల బంద్‌కు ఎల్కతుర్తిలో సంపూర్ణ మద్దతు

- మండల అధ్యక్షులు గోడిశాల కిషన్, నందనం రవి

**ఎల్కతుర్తి మే 20(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన 24 గంటల దేశవ్యాప్త బంద్‌లో భాగంగా మండలంలోని మెడికల్ దుకాణాలు స్వచ్ఛందంగా సంపూర్ణంగా బంద్ నిర్వహించాయి.ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గోడిశాల కిషన్, నందనం రవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా మందుల విక్రయాలను నియంత్రించాలని, భారీ డిస్కౌంట్ల పేరుతో నకిలీ మందుల విక్రయాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆన్లైన్ విక్రయాల ప్రభావంతో చిన్న మెడికల్ షాపులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న కెమిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ బంద్ చేపట్టినట్లు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి చిన్న వ్యాపారులను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని మెడికల్ షాపుల యజమానులు ఐక్యంగా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జనగాని ప్రవీణ్, గొడిశాల కార్తీక్, తిరుపతి, చిర్ర ఉదయ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ 15వ వార్డు లో నిలిచి పోయిన సి సి రోడ్డు పనులు

- తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్న ప్రజలు
- ద్విచక్ర వాహనదారులకు ప్రమాదల భయం
- వర్ష కాలంలో మరింత ప్రమాదం

**జన సముద్రం న్యూస్ మే 20 దేవరకొండ. నల్గొండ జిల్లా.ప్రతినిధి. ఎండీ.తన్వీర్**

దేవరకొండ పట్టణంలోని 15వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభించి మధ్యలోనే మూలముల్పి వదిలివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు పూర్తిగా అధ్వానంగా మారి, రోజూ రాకపోకలు చేసే వాహనాలు దెబ్బతింటూ పెద్ద మొత్తంలో నష్టం జరుగుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ




ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.కాబట్టి వెంటనే స్పందించి, 15వ వార్డులో నిలిచిపోయిన సీసీ రోడ్డు పనులను పూర్తి చేసి, రోడ్లను సరిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవలసిందిగా15వ ప్రజల విజ్ఞప్తి

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ పట్టణ కేంద్రంలోని గోకుల్ నగర్ లో ప్రజల చిరకాల కోరికను నెరవేరుస్తూ నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి,డిసిసి జనరల్ సెక్రెటరీ ఎర్రం మనోహర్,మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,వార్డ్ సభ్యులు కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్,పంజాల ప్రవీణ్ గౌడ్,సోమ శివ కుమార్,నెల్లుట్ల శ్రీశైలం,పిట్టల శ్యామల శ్రీనివాస్,బుర్రి సుదర్శన్,ఆకుల దివ్య సాయి కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసులు సత్యనారాయణ గౌడ్,సోమ ముత్యాలు,ఓవల్ దాస్ వీరేశం,రోడ



శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు సామల వేణు,టంటం రఘు,పంజాల సదానంద గౌడ్,గోల్కొండ నరేష్,గోల్కొండ మహేష్,మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# దేవరకొండలో విజయవంతంగా ముగిసిన మెడికల్ షాపుల బంద్






**జన సముద్రం న్యూస్ మే 20.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో మెడికల్ షాపుల బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. 'ది ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్' జాతీయ సంస్థ పిలుపులో భాగంగా... 'ది తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్' మరియు స్థానిక 'దేవరకొండ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఈ బంద్‌ను నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల యజమానులు స్వచ్ఛందంగా షాపులను మూసివేసి నిరసన తెలిపారు.

?అయితే, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రజలు కూడా తమ నిరసనకు సహకరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. అత్యవసరం పరిస్థితులలో మెడిసిన్ ( మందులు) అమ్మేందుకు గార్లపాటి జగతయ్య మెడికల్ హాల్ అందుబాటులో ఉంచినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గార్లపాటి జగతమ్య, అధ్యక్షులు" గుంటోజు చంద్రశేఖర్

కార్యదర్శి - బాల గణేష్, కోషదికారి: పొట్ట బత్తుల శేఖర్,తదితరుల కార్యసద్యులు,తదితర కెమిస్ట్ సోదరులు రియాజ్, శ్రవణ్, రియాంద్, నాగరాజు, మారం మల్లయ్య , కృష్ణ ( అపోలో ),( మెడిప్లస్ ) ప్రశాంత్, బాబా, తదితరులు ఉన్నారు.

# మృత్యుని కుటుంబాన్ని పరామర్శించిన మోహారం( పీర్ల పండుగ) గ్రూపు సభ్యులు

**వెల్దండ,మే,21(జనసముద్రం న్యూస్)**

వెల్దండ మండల పరిధిలోని చేర్యార్ గ్రామానికి చెందిన బుర్ర లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు,విషయాన్ని తెలుసుకున్న మొహరం( పీర్ల పండుగ )గ్రూప్ సభ్యులు బుధవారం ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యం పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కనిపించారు అనంతరం కుటుంబ సభ్యులకు 10,000/- పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎండి షకీల్,ఎండి మహబూబ్ పాషా(ఎండి కైలాబ్),ఎండి అల్లిలుద్దీన్,కేశమోని లాలయ్య,మల్కేడి భాష,రౌతు తిరుపతయ్య,గొడుగు రమేష్, ఎండి అఫ్జల్,పురుగుల రమేష్,కేశమోని జంగయ్య



తదితరులు పాల్గొన్నారు

# ఆలయ నిర్మాణానికి కానుగుల జోగయ్య కన్యాకుమారి రూ, 1లక్షల విరాళం అందజేత

**వెల్దండ,మే,21(జనసముద్రం న్యూస్)**

మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి కానుగుల జోగయ్య కన్యాకుమారి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు రూ,1 లక్షల విరాళాన్ని ఆలయం కమిటీ సభ్యులకు మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ గుద్దేటి ప్రభాకర్ దామోదర్ రెడ్డి శ్రీదేవి సింహారెడ్డి మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్ వార్డు నెంబర్ సభ్యులు జంగిలి ఆనంద్ శేఖర్ పిల్లి దేవేందర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ప్రవీణ్ బిట్టి సైదులు టైలర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బిఆర్ఎస్ నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

---పాల్గొన్న మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**జనసముద్రంలో యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**





బీబీనగర్ మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,ఆర్యవైశ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్.వారితో పాటు బీబీనగర్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మండల నాయకులు పిట్టల అశోక్,బీబీనగర్ మండల్ మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,కొలను దేవేందర్ రెడ్డి,దేవరకొండ శ్రీనివాస్,నరేందర్ నాయక్,జక్కి నాగేష్,లోకదాస్ ఉప్పలయ్య,టంటం గణేష్,తులసి అజయ్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా జెల్లెల పెంటయ్య

**●జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండమడుగు నర్సింహ్మ ఏకగ్రీవంగా ఎన్నిక**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**





రామన్నపేట మండల కేంద్రంలో 18,19 తేదీలలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలో 33 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారని జిల్లా అధ్యక్షులుగా జెల్లెల్ల పెంటయ్య,ప్రధాన కార్యదర్శిగా కొండమడుగు నర్సింహ్మ,జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి,గుంటోజీ శ్రీనివాస్ చారి,రాచకొండ రాములమ్మ ,సల్లురి కుమార్ సహాయ కార్యదర్శులుగా బొల్లు యాదగిరి,గంగాదేవి సైదులు,పల్లెర్ల అంజయ్య,జూకంటి పౌల్,కూకుట్ల చొక్కాకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరు వెంకట్రాములు ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ఒక ప్రకటన ద్వారా జిల్లా మూడవ మహాసభలకు ఆతిథ్యమిచ్చి జయప్రదం చేసిన రామన్నపేట మండల కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారని,ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి పేదలు,దళితులు,గిరిజనులు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని,కనీస వేతనాలు చట్టము అమలు చేసి వ్యవసాయ కూలీలకు రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలి.జిల్లాలో ప్రాజెక్టుల కింద, కాలువల కింద,త్రిబుల్ ఆర్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో పాటు భూముల మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు కూడా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని,విబి-జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని,ఉపాధి హామీలో ఈ - కేవైసీ విధానాన్ని రద్దుచేసి పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి నీళ్లు,నీడ కోసం టెంట్,మెడికల్ కిట్టు,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని పేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు,మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు,పెన్షన్లు పెంపు,ఇండ్లు,ఇళ్ల స్థలాలు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పథకం పేరుతో దళితులకు ఇస్తానన్న దళిత 12 లక్షల రూపాయలు ఇవ్వాలని,విద్యా,వైద్యం పేదలందరికీ ఉచితంగా అందించాలని,దళిత వాడలు,గిరిజన తండాలు,కూలీ పేటల అభివృద్ధి ప్రత్యేక నిధులు కేటాయించాలని తీర్మానాలు చేయడం జరిగిందని,ప్రభుత్వం వీటిని అమలు చేయకుంటే పోరాటాలు కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళనలు నిర్వహించాలి:దేవరకొండ మాజీ శాసనసభ్యులు

**జన సముద్రం న్యూస్ మే 20 దేవరకొండ. జిల్లా. నల్గొండ**



దేవరకొండ నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆందోళనలు నిర్వహించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిరసనగా కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాలని ఆయన కోరారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన పడుతున్నారు అని ఆయన అన్నారు.అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు అని అన్నారు.గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్తితిలో ప్రభుత్వం లేదు అని అన్నారు.కేసీఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 2 కేజిల వడ్లు కట్ చేస్తున్నారు అని వెంటనే ఆపాలని కోరారు.మిల్లర్లు 3కేజీలు కట్ చేస్తున్నారు అని ఆయన తెలిపారు.అధికారులు ఏం చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల్లో తిరగాలి అని సూచించారు ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది అని అన్నారు.పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి దిగిపోవాలి అని కోరారు.పంట కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైంది అని ఆయన అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన 7గ్యారంటీలు,420హామీలు అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.

# ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ పండుగకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక,

**●రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 20, 2026:**





జూన్ 2వ తేదీన ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో జరగనున్న ఇందిరమ్మ పండుగలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, పాల్గొంటారని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్న ప్రాంతాలను బుధవారం రాష్ట్ర ఆబ్కారీ -మద్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, కె.హరిత, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, అధికారులతో కలిసి సందర్శించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అనేక మంది లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందని, జూన్ 2వ తేదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇందిరమ్మ పండుగలో 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇంటి పెద్దగా గుర్తించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తూ ప్రజలకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం 2వ విడతలో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇండ్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ పాలనలో ఇందిరమ్మ రాజ్యం నెరవేరిన సొంతింటి కల





**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 20**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట. మండలం రాజన్నపేటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థిక సహాయం చేసి సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి పారదర్శకంగా ఇంటి నిర్మాణం జరిగే విధంగా కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి పలు ప్రశంసలు కురిపిస్తున్న లబ్ధిదారులు పేదవారి సొంత ఇంటికలను ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం చేస్తూ సొంత ఇంటి కాలను నిజం చేస్తున్న ముఖ్యమంత్రి కి నీరాజనాలు పలుకుతున్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకొని బుధవారం రోజున గృహప్రవేశం చేసిన రాజన్నపేట గ్రామస్తులు బిపేట లక్ష్మి శంకర్ లు ఆనందం వ్యక్తం చేశారు గృహప్రవేశానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బిపేట లక్ష్మి శంకరులు మాట్లాడుతూ రేవంత్ పాలనలో మళ్ళీ ఇందిరమ్మ రాజ్య రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ

పేదవారి సొంత ఇంటి కలలు నెరవేర్చడం ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మటి నరసయ్య మార్కెట్ కమిటీ ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్ రాజన్నపేట గ్రామ సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి దత్తాద్రి గౌడ్ గిరిధర్ రెడ్డి మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్కే సాహెబ్ రాజన్నపేట మాజీ సర్పంచ్ ముక్క శంకర్ భూపాల్ రెడ్డి చల్లబాల్ రెడ్డి కటిక రవి పదవ వార్డు నెంబర్ నీరటి శ్రీనివాస్ రాజన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలనాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను పకడ్బందీగా చేపట్టాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 20, 2026:**





వరి ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం రామారావుపేట లో గల రైస్ మిల్, కోటపల్లి మండలం సర్వాయిపేటలో గల గోదాం, వేమనపల్లి మండల కేంద్రంలో గల గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని, తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియన జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

**●తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**వెల్దండ, మే, 21(జనసముద్రం న్యూస్)**



యువత క్రమశిక్షణ తోపాటు, నాయకత్వ లక్షణాలతో క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో గత వారం నుంచి నిర్వహించిన (ఆర్పిఎల్) క్రికెట్ టోర్నమెంట్ ముఆయన ముఖ్య అతిథులుగా హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కావని, యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చి స్నేహభావాన్ని పెంపొందించే సాధనమన్నారు.ముఖ్యంగా క్రికెట్ ఆటలో గెలుపు, ఓటములు సహజమని, కానీ క్రీడాస్ఫూర్తి అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలవాలనే లక్ష్యంతో ఆడాలని, అదే సమయంలో పరస్పర గౌరవం మరియు క్రమశిక్షణను పాటించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి టోర్నమెంట్‌లు మంచి అవకాశాలుగా నిలుస్తాయని పేర్కొంటూ, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని యువతకు ఆకాంక్షించారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వెల్దండ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్టా రామిరెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, కల్వకుర్తి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గణేష్, మాజీ సర్పంచ్ పవన్ కుమార్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, తాజుదిన్, రాజు, రమేష్, నగేష్, వార్డు సభ్యులు నరేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం,

**●మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 20, 2026:**







గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ నియంత్రణ లింగ ఎంపిక నిషేధ చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశానికి హాజరై జిల్లాలో పని చేస్తున్న స్కానింగ్ కేంద్రాలు, స్త్రీ వైద్య నిపుణుల దగ్గర ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా అందిస్తున్న వైద్య సేవల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, అడగడం చట్టరీత్యా నేరమని తెలిపారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ఇందులో భాగంగా గర్భిణీల పర్యవేక్షణ, అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల పర్యవేక్షణ, తనిఖీలు, రికార్డులు, సి సెక్షన్ ఆడిట్, తల్లులకు మహిళా సంఘాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం చేయాలని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ పిసిపి యాంటీ యాక్ట్ పుస్తకము, స్కానింగ్ మిషన్ల వివరాలు ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో ఎలాంటి ఫోటోలు ఉండరాదని, స్కానింగ్ కు వచ్చే గర్భిణులకు సౌకర్యములు కల్పించాలని, లింగ నిర్ధారణ పైన అవగాహన కార్యక్రమాల గోడ ప్రతులను అతికించాలని, ఆసుపత్రి సర్టిఫికెట్లు, సేవల సంబంధిత రుసుముల వివరాలు గోడపై ప్రదర్శించాలని తెలిపారు. నూతన స్కానింగ్ మెషిన్ కొనడానికి ముందుగానే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని, పాత మిషన్ తీసివేయాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి అనుమతి తీసుకోవాలని, మూసివేసిన స్కానింగ్ సెంటర్ లో ఉన్న పరికరాలు, యంత్రాలను విక్రయించినట్లయితే కొనుగోలు చేసిన వారి సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలో భ్రూణ హత్యల నివారణకు కమిటీ సభ్యులందరూ సహకారం అందించాలని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలను సందర్శించి లోపాలు ఉన్న వారికి మెమోలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. అరుణశ్రీ, డా. శ్రీదేవి, డా. సుధాకర్, డా. అభినవ్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డి. పి. ఓ. ప్రశాంతి, సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ హారిక, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 20, 2026: మంచిర్యాల**





జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేసి కేటాయించబడిన గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలోని గాయత్రి రైస్ మిల్లు, హాజీపూర్ మండలం నర్సింగాపూర్ లోని రాజరాజేశ్వరి గోదాము లను మండల తహసిల్దార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు, మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా గోదాములకుతరలించడంజరుగుతుందని, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలని, దిగుమతికి సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. జిల్లాలోని రైతులు ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు..!

**జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి మే.20.**

**•బెల్ట్ షాపుల్లో ఏరులై పారుతున్న మద్యం**

**•ఎక్సైజ్ శాఖ మౌనం వెనుక మర్మమేంటి..?**

పెదపారుపూడి మండలంలో అక్రమ బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుండగా, ఎక్సైజ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని గ్రామాలలో మూడు నుంచి నాలుగు వరకు బెల్ట్ షాపులు బహిరంగంగానే నడుస్తుండటం పరిస్థితి తీవ్రతకు నిదర్శనంగా మారింది.మండలంలోని, పెదపారుపూడి, వెంట్రప్రగడ, ప్రాంతాల్లో ప్రభుత్వ అనుమతితో వైన్ షాపులు ఉన్నప్పటికీ, వాటిని అడ్డంగా పెట్టుకుని గ్రామాల్లో అక్రమ మద్యం వ్యాపారం విస్తరిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. రాత్రి వేళల్లో వైన్ షాపులు మూసివేసిన తర్వాత బెల్ట్ షాపులే అసలు కేంద్రాలుగా మారుతున్నాయని ఆరోపిస్తున్నారు. "ఎవరూ రారు... మేమున్నాం" అంటూ కొందరు నిర్వాహకులు బహిరంగంగానే వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

### అధిక ధరకు మద్యం

ఒక్కో మద్యం సీసాపై బెల్ట్ షాపుల్లో రూ.30 నుంచి రూ.50




వరకు అదనపు వసూళ్లు చేస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల వద్ద మద్యం మత్తులో తరచూ గొడవలు, అసాంఘిక ఘటనలు చోటుచేసుకుంటున్నా అధికారులు స్పందించడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇక ఆశ్చర్యకర విషయం ఏమిటంటే... స్వయంగా కూటమి పార్టీకి చెందిన కొందరు స్థానిక నేతల అండదండలతో బెల్ట్ షాపుల నిర్వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక నేతల అండదండలతోనే ఈ దందా నిర్భయంగా సాగుతోందని ప్రజల్లో చర్చ జరుగుతోంది. ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### కన్నెత్తి చూడని ఎక్సైజ్ శాఖ

ఎక్సైజ్ శాఖ అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నప్పటికీ ఎలాంటి దాడులు, తనిఖీలు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడుతున్నారు. గ్రామాల్లో మద్యం విక్రయాలు పెరగడంతో కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని, యువత మద్యానికి బానిసవుతోందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




### శాంతిభద్రతలకు విఘాతం

అక్రమ మద్యం గ్రామాల్లో విపరీతంగా పెరిగిపోవడంతో చిన్నారులు సైతం మద్యానికి అలవాటు పడుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో గ్రామాల్లో శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉందని చిన్నారుల తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు. అక్రమ మద్యం దందాను ప్రశ్నించిన వారిపైనే కొందరు బెల్ట్ నిర్వాహకులు మా ఇష్టం... మీ చేతనైంది చేసుకోండి" అంటూ బెదిరింపులకు, ఎదురుదాడులకు దిగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### లక్షల్లో ఆదాయం

ప్రతి నెల లక్షల రూపాయల అక్రమ మద్యం వ్యాపారం జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ చర్యలు మాత్రం నామమాత్రంగానే ఉన్నాయని మండల ప్రజలు మండిపడుతున్నారు. గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు వైన్ షాపులను తలపించేలా నడుస్తున్నా అధికారులు కనీస తనిఖీలు కూడా చేపట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ బెల్ట్ షాపులపై ప్రత్యేక దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రైతు సంక్షేమం కోసం 'మట్టి ప్రసాదం'...ఐ ఎస్ జగన్నాధపురంలో శ్రీకృష్ణ చైతన్య స్వామి ప్రత్యేక

**జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా మే 20 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

దేశానికి వెన్నెముక అయిన రైతు సుభిక్షంగా ఉండాలనే సమున్నత లక్ష్యంతో భద్రాచలం ఆశ్రమ నిర్వాహకులు చేపట్టిన పవిత్ర యాత్ర పశ్చిమ గోదావరి జిల్లాకు చేరుకుంది. భద్రాచలంలోని శ్రీ గో - గోవింద కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీకృష్ణ చైతన్య స్వామి బుధవారం ఐ ఎస్ జగన్నాధపురం లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు.ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి విచ్చేసిన స్వామీజీకి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం'గడప గడపకు నారసింహం' కార్యక్రమంలో భాగంగా ఆలయ పరిసరాల నుండి పవిత్రమైన పుట్టమట్టిని సేకరించారు.

ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ... గత పది ఏళ్లుగా మా ఆశ్రమం ద్వారా వివిధ నారసింహ క్షేత్రాల నుండి పవిత్ర మట్టిని సేకరించి, దానికి ఆశ్రమంలో 41 రోజుల పాటు భూ వరాహ యాగం, విశేష హోమాలు నిర్వహిస్తున్నాం. ఈ 'మట్టి



ప్రసాదాన్ని' పొలాల్లో చల్లుకోవడం వల్ల పంటలకు ఎటువంటి చీడపీడలు ఆశించకుండా, అధిక దిగుబడి వస్తోందని వేలాది



మంది రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు" అని ఆయన తెలిపారు. ఇప్పటికే తెలంగాణలోని 16 ప్రముఖ నరసింహ క్షేత్రాల నుండి మట్టి సేకరణ పూర్తయింది.ఈ మే నెలలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ క్షేత్రాలను సందర్శిస్తూ మట్టిని సేకరిస్తున్నారు.రాబోయే ఎరువాక పౌర్ణమి రోజున భద్రాచలంలో భారీ ఎత్తున యాగం నిర్వహించి, రెండు రాష్ట్రాల రైతులకు ఈ మట్టిని ఉచితంగా పంపిణీ చేయనున్నారు.ఆధ్యాత్మికతను వ్యవసాయంతో ముడిపెట్టి రైతులకు అండగా నిలుస్తున్న ఈ కార్యక్రమం పట్ల భక్తులు, రైతాంగం ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, ఏఈవో ఐ .రమణ రాజు ,ఆలయ సిబ్బంది ,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**కృతజ్ఞతలు తెలిపిన నవులూరి శివారెడ్డి**

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 20;**

గత వారం రోజుల క్రితం ప్రజల త్రాగునీటి సమస్యను తీర్చమని మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు రమణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నవులూరి శివారెడ్డి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి విజ్ఞప్తి చేయగా తక్షణమే సమస్యపై సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించినందుకు గాను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి నవులూరి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అడగ్గానే తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు సదా రుణపడి ఉంటాను అని శివారెడ్డి అన్నారు. అలాగే ఈ వారం రోజుల పాటు ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు తప్పనిసరైతేనే తగిన జాగ్రత్తలు తీసుకోని బయటకు వెళ్ళాలని, చిన్న పిల్లలను బయటకు పంపించవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మంచినీరు ఎక్కువగా త్రాగాలని, బయటకు వెళ్ళేటప్పుడు తలకు టోపీ, కండువా, హెల్మెట్ ధరించాలని కోరారు.



జూలకంటి బ్రహ్మానందరెడ్డి,
మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే.



నవులూరి శివారెడ్డి,
మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి.

## ద్వారకాతిరుమలలో భక్తులకు 'చల్లని' ఊరట.. భక్తులు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి జలప్రసాదం పంపిణీ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 20 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు వినూత్న చర్యలు చేపట్టారు. క్షేత్రానికి వచ్చే భక్తులు భానుడి తాపానికి గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో దేవస్థానం యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.సాధారణంగా ఎండల సమయంలో భక్తులు మంచినీటి కోసం క్యూలైన్లు వదిలి బయటకు రావాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు ఆ అవసరం లేకుండా భక్తులు ఎక్కడ ఉంటే అక్కడికే వెళ్లి ఆలయ సిబ్బంది స్ప్రేర్ మిషన్ ద్వారా జలప్రసాదాన్ని మంచినీరు అందజేస్తున్నారు. భక్తులు డిహైడ్రేషన్కు గురికాకుండా ఉండేందుకు "వడ జావ"అంతేకాకుండా చిన్న పిల్లలకు పాలు అందజేస్తున్నారు. క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండే భక్తులకు ఇది ఎంతో ఊరటనిస్తోంది.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆలయ ప్రాంగణం మరియు క్యూలైన్ల వెంబడి ఎండ తగలకుండా భారీ షెడ్లు, చలువ



భక్తుల వద్దకే వెళ్లి మంచినీరు అందిస్తున్న సిబ్బంది.

పందిళ్లను ఏర్పాటు చేశారు.

భక్తుల పాదాలు కాలనివ్వకుండా నడక మార్గాల్లో చల్లని మ్యాట్లను పరిచారు.రద్దీ ఎక్కువగా ఉండే క్యూ కాంప్లెక్స్ ప్రాంతాల్లో భక్తులకు ఉపశమనం కలిగించేలా భారీ ఎయిర్ కూలర్లు, ఫ్యాన్లను ఏర్పాటు చేశారు.వేసవి తీవ్రత దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారు. కార్యనిర్వహణ అధికారి ఆదేశాల మేరకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు పట్ల భక్తులు



పిల్లలకు పాలు అందిస్తున్న ఆలయ సిబ్బంది.

హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎండలు మండుతున్నా, ఆలయ సిబ్బంది అందిస్తున్న సేవలు స్వామి వారి దర్శనాన్ని సులభతరం చేస్తున్నాయని భక్తులు కొనియాడుతున్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 20, 2026:**





రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాము, మొర్రిగూడలోని రాఘవేంద్ర రైస్ మిల్ గోదాము, చింతగూడలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రం ను అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అవసరమైన లారీలను వెంటనే సమకూర్చాలని, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, హమాలీలు, లారీల సమన్వయంతో ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రేషన్ డీలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 20:**



భీమారం మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ నరహరి సంతోషిని రెడ్డి మృతి చెందడంతో, కుటుంబ సభ్యులను మంచిర్యాల జిల్లా రేషన్ డీలర్స్ సంఘం నాయకులు బుధవారం రోజున భీమారం గ్రామానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000, పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబ సభ్యులకు మంచిర్యాల జిల్లా రేషన్ డీలర్స్ సంఘం తరపున అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా రేషన్ డీలర్స్ అధ్యక్షులు మోట పలుకుల సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ సత్యనారాయణ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, కోశాధికారి కిషన్, భీమారం మండల అధ్యక్షులు పోడేటి శ్రీనివాస్, ఎడ్ల వీరేష్, పోటు సౌజన్య భాస్కర్ రెడ్డి, కలగూర తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు జాఫర్, సాగర్, బాపన్న, నస్పూర్ మండల అధ్యక్షులు రవి, మంచిర్యాల మండల అధ్యక్షులు మహేందర్, వివిధ గ్రామాల రేషన్ డీలర్స్ పాల్గొన్నారు

## జాతీయ ఫెన్సింగ్ పోటీలకు చైతన్య కుమార్ ఎంపిక



**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో మే నెల 22వ తేదీ నుండి జరగబోయే 21వ జాతీయ అండర్ 17 క్యాడెట్ ఫెన్సింగ్ పోటీలకు కంచికచర్ల లోని ఏకత్వా అంతర్జాతీయ పాఠశాల విద్యార్థి బాణావత్ చైతన్య కుమార్ ఎంపికైనట్లు జిల్లా ఫెన్సింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి నాగం సతీష్ బాబు తెలిపారు. ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా తణుకులోని ఏఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో చైతన్యకుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాంశ్య పథకాన్ని కైవసం చేసుకుని జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏకత్వా పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ అమరనేని మనోజ్ చైతన్య కుమారుని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ ఫెన్సింగ్ అనేది కత్తులతో ఆడే ఒక పురాతనమైన, అత్యంత ఆసక్తికరమైన ఒలింపిక్ పోరాట క్రీడ అని ఇటువంటి పురాతన క్రీడను తమ పాఠశాలలో ప్రవేశపెట్టి ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఫెన్సింగ్ ఎన్ఐఎస్ శిక్షకులు విజయ్ కుమార్ గోగులమూడిని పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో చైతన్య తండ్రి బాణావత్ బాలకృష్ణా పాల్గొన్నారు

# గోదావరి పుష్కరాలకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయండి : కలెక్టర్ కీర్తి చేకూరి

**తూర్పుగోదావరి/ సీతానగరం (జిల్లా ప్రతినిధి)/ మే 20/ జనసముద్రం న్యూస్ :**

2027 గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్‌తో కలిసి జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని గోకవరం, కోరుకొండ, సీతానగరం మండలాల్లోని రూట్ మ్యాప్లను, ముగ్గుళ్ళ పూజారి రేవు, మునికూడలి దేవాన్ష్ పుష్కర ఘాట్లను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఘాట్ల బలోపేతం, రవాణా, తాగునీరు, పారిశుధ్యం, పార్కింగ్, భక్తుల రద్దీ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా వాహనాల రాకపోకలు, పార్కింగ్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ పుష్కరాల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, అత్యవసర సేవల నిర్వహణకు పోలీసు శాఖ తరఫున ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, డీఎస్పీ జీవన, సీఐ మూర్తి, ఎస్ఐ బి వినయ్ ప్రతాప్, ఎంపీడీవో ఎం భారతి, డిప్యూటీ ఎంపీడీవో కెవిఎస్ఎస్ఎస్ మూర్తి, ఏవో సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



దేవాన్ష్ ఘాట్ ను పరిశీలిస్తున్న కలెక్టర్ మరియు ఎస్పీ



ముగ్గుళ్ళ పూజారి రేవును పరిశీలిస్తున్న అధికారులు

## నెల్లూరు జిల్లాలో రైతుల ఆందోళన.



**నెల్లూరు, మే 20, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మనుబోలు మండలంలోని పూడూరి పాలెం లో ఓ వ్యక్తి రొయ్యలు సాగు చేస్తున్నారు. దీంతో సమీప రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ఆందోళన చేశారు. 150 ఎకరాల్లో రొయ్యలు సాగు చేయడంతో నేల సారం తగ్గి తమ పొలాల్లో పంట సరిగా పడటం లేదని వారు వాపోయారు. వెంటనే చర్యలు తీసుకోవాలని వారు తాసిల్దార్ని కోరారు. అధికారులు ఏమి చర్యలు తీసుకుంటారు, రైతులకు ఎలా న్యాయం చేస్తారు వేచి చూడాల్సిందే.

## కిరీటము నకు టోకార" అను వార్త వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము కు చెందినది కాదు అని, కార్య నిర్వహణ అధికారి అన్నారు.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం.మే.20.**

గుడివాడ పట్టణంలో ముఖ్య వార్త గా సోషల్ మీడియా నందు మరియు ఇతర గ్రూపుల యందు ప్రచారము జరుగుచున్న "గుడివాడ లో దేవుని కిరీటము నకు టోకార" అను వార్త పాటిమీద,జగన్నాధపురంలో వెంచేసియున్నా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము కు చెందినది కాదు అని, శ్రీ స్వామి వారి ఆభరణములు అత్యంత భద్రముగా బ్యాంకు లాకర్ నందు ఉంచబడినవి అని గత 4 రోజుల క్రిందట దేవాదాయ శాఖ, జ్యువలేరి అధికారులచే కూడా వెరిఫికేషన్ చేయబడినవి అని...పాటిమీద శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తులు ఆందోళన చెందజాలరని తెలియ పరుస్తూ....కార్యనిర్వాహణధికారి మరియు ధర్మకర్తలు మండలి ఛైర్మెన్ మరియు సభ్యులు.

## మీ విజయాలు మరింత ఎత్తుకు ఎదిగాలి : నవులూరి శివారెడ్డి





**జనసముద్రంన్యూస్, మాచర్ల,మే 20;**

మీ విజయాలు మరింత ఎత్తుకు ఎదిగాలి, మీ అభిమానులు గుండెల్లో మీరు ఎప్పటికీ యంగ్ టైగర్ గా నిలవాలని కోరుకుంటూ బుధవారం పుట్టినరోజు జరుపుకుంటున్న నందమూరి తారకరామారావు (జూనియర్ ఎన్టీఆర్) కు మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి తన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధాన్యం రవాణాకు సరిపడా లారీలను కేటాయించాలి,

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 20, 2026: మంచిర్యాల**

జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన వరి ధాన్యం రవాణా కు సరిపడా లారీలను కేటాయించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ తో కలిసి రవాణా లారీల గుత్తేదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని తరలింపుకు సరిపడా లారీలను కేటాయించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు త్వరితగతిన తరలించి ధాన్యం దిగుమతి వేగంగా అయ్యేలా చూడాలని తెలిపారు. దిగుమతికి అవసరమైన హమాలీల సంఖ్య పెంచుకోవాలని తెలిపారు. ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేసి జిల్లాలో కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## " తీరం, బోటు మనదే " దొంగతనం మనదేనా, మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు కాకాని. గోవర్ధన్ రెడ్డి.



**నెల్లూరు, మే 20, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

సీఎం మంగళవారం కావలి పర్యటనపై వైసిపి నేత, మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి బుధవారం విమర్శలు గుప్పించారు. మాట్లాడుతూ జాలర్ల కోసం తమ నాయకుడు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బోగోలు మండలం, జువ్వలదిన్నె ఫిషింగ్ ఆర్బర్ ను, సాగర్ డిఫెన్స్ జోగోలదిన్నె నుంచి మరోచోటకు తరలిస్తామని జగన్ తెలిపారు. జాలర్ల దొంగతనం చేస్తే ప్రభుత్వం పట్టించుకోలేదు. తీరం బోటు మనదే అన్నారు. మరి దొంగతనం మీదేనానని కాకాని ఎద్దేవా చేశారు.

## టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు టీడీ జనార్ధన్ ను కలిసిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు



**ఒంటిమిట్ట,జనసముద్రం న్యూస్ , మే 20:**

రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశానుసారం , బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు టీడీ జనార్ధన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు .ఒంటిమిట్ట లో నెలకొన్న రాజకీయ వ్యవహారాల గురించి మాట్లాడడం జరిగింది. టీడీ జనార్ధన్ దానికి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమం జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు,స్పెషల్ క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ,సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గడ్డం అమృతమ్మ మృతిపై గ్రామంలో విషాదం

### సంతాపం తెలిపిన సర్పంచ్ గొలిపెల్లి సంపత్



**ఎల్కతుర్తి మే 20(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామానికి చెందిన గడ్డం అమృతమ్మ అనారోగ్యం, వృద్ధాప్య సమస్యలతో మృతిచెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గొలిపెల్లి సంపత్ మృతురాలి నివాసానికి చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అమృతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్, వారి బాధలో తాము భాగస్వాములమని తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, గ్రామ ప్రజలంతా వారికి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అలాగే అమృతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొని మృతురాలికి ఘనంగా నివాళులర్పించారు.

## శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 20 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి బుధవారం హైదరాబాద్ వాస్తవ్యులు రెండు చింతల శ్రీనివాస ప్రసాద్ కుటుంబ సభ్యులు రూ. 1,00,000/- విరాళాన్ని అన్నదాన కార్యాలయంలో జమ చేశారు. సూపర్నెంట్ కే. కిషోర్ దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

## వైభవంగా శివయ్య కళ్యాణం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 20 ద్వారకా తిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్ర పాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో శివదేవుని కళ్యాణ మహోత్సవం బుధవారం నేత్రపర్వంగా జరిగింది.ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని వైభవంగా నిర్వహించిన ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ ముఖా మండపంలో ఏర్పాటు చేసిన వేదికపై గంగా, పార్వతి సమేత శివయ్య కళ్యాణమూర్తులను ఉంచి అర్చకులు పుష్పలంకారాలు చేశారు. శుభ ముహూర్త సమయంలో నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర బెల్లం ధరింపజేసి మాంగల్య ధారణ, తలంబ్రాలు, మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపారు.

## టంగుటూరి ప్రకాశం పంతులుకి ఘన నివాళు లర్పించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ నాయకులు



**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**

నేడు విజయవాడ జనసేన పార్టీ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలకి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని పోరాడిన గొప్ప వ్యక్తులలో టంగుటూరి ప్రకాశం పంతులు పాత్ర ఎనలేనిదని తెలిపారు. నిస్వార్ధంగా తెలుగు ప్రజల కోసం పోరాడిన ఆతనికి ఆంధ్ర కేసరి అని పేరుతో ప్రజలు గౌరవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దోమకొండ అశోక్, గన్ను శంకర్, సోడిశెట్టి రాధా, హనుమంతు, శ్రీనివాస్ రావు, నాంచారయ్య, రాజా నాయుడు, చిరంజీవి యువత నాయకులు శ్యామ్ ప్రసాద్
వీర మహిళలు రావి సౌజన్య, తిరుపతి అనూష, తమ్మిన పూర్ణిమ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్

**నెల్లూరు, మే 20, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

వాకాడు గొల్లపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవం జరుగుతున్న నేపద్యములో ఆలయ ధర్మకర్త, టిడిపి నాయకుడు పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి గూడూరు ,సూళ్లూరుపేట ఎమ్మెల్యే ల ను ఆహ్వానించగా ,గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాసిం సునీల్ కుమార్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ విజయ్ శ్రీలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికి ,సత్కరించారు.



ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు  నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి.



**-ఈఘటనలో రూ.11,250 నగదు, 5 బైక్‌లు స్వాధీనం.**
**-8 మంది జుదారులు అరెస్ట్.**

**కుందుర్పి, మే 20, జనసముద్రం న్యూస్ :**

జిల్లా ఎస్పీ పి. జగదీష్ వారి ఆదేశాల మేరకు కుందుర్పి పోలీసులు మారువేషంలో దుస్తులు ధరించి పేకాట స్థావరంపై మంగళవారం యన్,వెంకటం పల్లి గ్రామ పరిసరాల్లో చింత చెట్టుల మధ్యన మెరుపు దాడి చేశారు. ఈక్రమంలోనే కళ్యాణదుర్గం డీఎస్పీ రవి బాబు పర్యవేక్షణలో, రూరల్ సీఐ నీలకంటేశ్వర సూచనలతో కుందుర్పి ఎస్ఐ ,జి,మహేష్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఈ దాడులు జరిగాయి.

రాబడిన సమాచారం మేరకు కుందుర్పి మండలం,యన్, వెంకటంపల్లి గ్రామ శివారులోని పొలాల్లో, చింత చెట్ల మధ్య పేకాట జూదం ఆడుతున్న 8 మందిని జుదారులును పోలీసులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

ఈ ఘటనలో నగదు: రూ. 11,250 మోటార్ సైకిళ్ళు 05 ను పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్ కు తరలించినారు.

**పోలీసుల హెచ్చరిక:**

కుందుర్పి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ పరిసర గ్రామాలలో ఎవరైనా గ్యాంబ్లింగ్ నిర్వహించినా, జూదం ఆడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంటేశ్వర ఘాటుగా హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొన సాగిస్తున్నారని తెలిపారు. ప్రజలు తమ ప్రాంతాలలో జరిగే జూదం లేదా ఇతర అసాంఘిక కార్యక్రమాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 కానీ లేదా కుందుర్పి పోలీస్ స్టేషన్‌కు యస్,ఐ, అధికారులు కు సమాచారం తెలియజేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నమిల్లి సత్యనారాయణ సంతాప సభ







**నరసాపురం మే 20 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు డా. చినిమిల్లి సత్యనారాయణ ఆకస్మిక మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొని డా. చినిమిల్లి సత్యనారాయణ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, డా. చినిమిల్లి సత్యనారాయణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. విద్యా రంగంలో వైఎన్ కళాశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని, సమాజ సేవలో ఆయన చూపిన నిబద్ధత ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. జనసేన పార్టీ బలోపేతానికి కూడా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.

అలాగే టీడీపీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ,



డా. చినిమిల్లి సత్యనారాయణ వైద్య వృత్తిని సేవగా భావించి ఎన్నో సంవత్సరాల పాటు ప్రజలకు వైద్య సేవలు అందించారని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎంతోమంది పేద ప్రజలకు అండగా నిలిచి వైద్య సహాయం చేసిన గొప్ప మనసున్న వ్యక్తి అని కొనియాడారు. వైఎన్ కళాశాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో నిరంతరం పనిచేశారని తెలిపారు. రాజకీయ నాయకుడిగానే కాకుండా వైద్యుడు, విద్యావేత్త, సేవాభావం కలిగిన వ్యక్తిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

డా. చినిమిల్లి సత్యనారాయణ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. డా చినిమిల్లి సత్యనారాయణ వైఎన్ కళాశాల సెక్రటరీ డా చినిమిల్లి సత్యనారాయణ వైఎన్ కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్‌గా వైస్ ప్రెసిడెంట్‌గా సేవలందించడంతో పాటు జనసేన పార్టీ సీనియర్ నాయకులుగా ప్రజల మధ్య విశేష గుర్తింపు పొందారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ), మాజీ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, కోరాడ పాపారావు, షేక్ హుస్సేన్, కడలి మోహన్, దొంగ పద్మారావు, నాగిడి రాంబాబు, దొంగ మురళి, మరియు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# ఆత్మకూరు పట్టణం సమగ్ర అభివృద్దే లక్ష్యంగా సరికొత్త మాస్టర్ ప్లాన్ : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**నెల్లూరు, మే 20, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్‌పై నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలపై విస్తృతంగా చర్చించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు పట్టణాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నాం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

పట్టణంలో రహదారుల విస్తరణ, అంతర్గత రోడ్ల కనెక్టివిటీ మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం, ఆధునిక డ్రెయినేజ్ వ్యవస్థ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ





మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు సూచించాం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు సమానంగా అభివృద్ధి చెందేలా అవసరాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేసి ప్రజలకు మెరుగైనపౌరసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించాం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

పట్టణ విస్తరణ, పెరుగుతున్న జనాభా అవసరాలు, భవిష్యత్ ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని దీర్ఘకాలిక ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశాం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వై.యస్.షర్మిలమ్మ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వైసీపీ, టిడిపి పార్టీల నుండి వందలాదిమంది కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి




**నెల్లూరు, మే 20, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారిని ఆదర్శంగా తీసుకొని నాలాగా చాలామంది యువత రాజకీయాల్లోకి వచ్చారు. ఎన్నో వేల కుటుంబాలను తన సంక్షేమం ద్వారా ఆదుకున్న ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రం విడిపోయిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో 12 సంవత్సరాలు పార్టీ జెండా మోసాం,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల అభిప్రాయాన్ని ఏనాడు పరిగణలోకి తీసుకోలేదు.కార్యకర్తల మనోవేదనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోర పతనానికి కారణమైంది.వైసిపి చేసే డ్రామాలు చూస్తున్న ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.నాడు- నేడు పథకం ద్వారా బడులకు రంగులు వేశారు కానీ, పిల్లలకు



విద్యనుఅందించేందుకుఅవసరమైనఉపాధ్యాయులను నియమించలేదు. పిల్లల భవిష్యత్తును అగమ్య గోచరంగా మార్చేశారు.ఉచితంగా వైద్య విద్యన అందించేందుకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను స్థాపించిన వ్యక్తి మహానేత వై.యస్. రాజశేఖర్ రెడ్డి మెడికల్ కళాశాలలో మేనేజ్మెంట్, ఎన్నారై కోటాను ప్రవేశపెట్టిన వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడు ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పేరిట వైసిపి నాయకులు డ్రామాలు ఆడుతున్నారు.- అధికారంలోకి వస్తే డీజిల్, పెట్రోల్ ధరలు పెంచమన్న వైసిపి, కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత రేట్లు పెంచాయి. పక్క రాష్ట్రాలతో పోల్చుకుంటే డీజిల్, పెట్రోల్ ధరలు మన రాష్ట్రంలో పది రూపాయలు ఎక్కువ.- కూటమి ప్రభుత్వం పరిపాలనలో విఫలమైంది.సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ అయ్యింది.పెన్షన్ల కోసం లబ్ధిదారులు కాగితాలు పట్టుకొని ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు.వైసీపీకి బటన్ నొక్కడం తప్ప, ప్రజల గుండెచప్పుడు తెలియదు. బటన్లు నొక్కేవారు మరలా తిరిగి అధికారంలోకి రారని తెలుసుకుంటే మంచిది. ప్రాంతీయ పార్టీలు ఒక వ్యక్తి అజెండా చుట్టే తిరుగుతాయి తప్ప రాష్ట్ర ప్రయోజనాలను ఆలోచించవు,ప్రజల గుండె చప్పుడు విన్న ఏకైక నాయకుడు వై.యస్. రాజశేఖర్ రెడ్డి అటువంటి ప్రేమ, ఆత్మీయత కలిగిన వ్యక్తి మన వై.యస్.షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కోవూరు నియోజకవర్గం నుండి నేను పోటీ చేసే అవకాశం కల్పించిన వై.యస్.రాజశేఖర్ రెడ్డి బిడ్డ వై.యస్. షర్మిలమ్మకు జీవితాంతం రుణపడి ఉంటా,కాంగ్రెస్ పార్టీ కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తాను, షర్మిలమ్మ వెంటే నడుస్తా, రాజకీయాల్లో ఎదగాలి, దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలి, ప్రజలకు సేవ చేయాలంటే జాతీయ పార్టీ కాంగ్రెస్ పార్టీతోనే మాత్రమే సాధ్యం. వై.యస్.షర్మిలమ్మ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నఅందరికీ హృదయపూర్వక అభినందనలు.

# కంప్యూటర్ ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్న అర్చన

## కంప్యూటర్ ద్వారా 20 మందికి ఉచిత కంటి పరీక్షలు- అర్చన,ఐ కేర్

**నెల్లూరు, మే 20, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మండల పరిధిలోని పంటపాలెం గ్రామంలో గల అర్చన ఐ కేర్ & ఆప్టికల్స్ నందు బుధవారం సుమారు 20 మందికి కంప్యూటర్ ద్వారా ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది,ఉచిత కంటి వైద్య పరీక్షలు అనంతరం సలహాలు సూచనతో పాటు అవసరమైన వారికి తక్కువ ధరలకే కంటి అద్దాలను అమర్చారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు అర్చన మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మెరుగైన కంటి చూపును అందించే విధంగా పంటపాలెం గ్రామంలో అర్చన,ఐ కేర్& ఆర్టికల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని సుమారు 16 సంవత్సరాల గా ముత్తుకూరులోని తమ సెంటర్ నందు వందల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు, చుట్టుపక్కల



ఫైల్ నెంబర్ వన్ ముత్తుకూరు

గ్రామాల ప్రజలు కంటి సమస్యల పరిష్కారం కొరకు సుమారు 30 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి ఉన్న నేపథ్యంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా ముత్తుకూరు, పంటపాలెం గ్రామాల్లో ఐ కేర్ & ఆప్టికల్స్ సెంటర్లు ఏర్పాటు చేశామని,ఐ కేర్ నందు ప్రతిరోజు కంప్యూటర్ ద్వారా పూర్తిగా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి తక్కువ ధరలకే అద్దాలు అమర్చుట జరుగుతుందని అర్చన తెలిపారు, కళ్ళు,మసక బారుట, చిన్న అక్షరాలు కనిపించకపోవడం డ్రైవింగ్ సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు నుండి వెలుతురు పలు సమస్యలకు ఉచిత పరీక్షలు నిర్వహించి పేద ప్రజలకు అందుబాటు ధరలకే అన్ని రకాల అద్దాలను అందిస్తున్నామని ఆమె అన్నారు, ప్రతి ఆరు నెలలకి ఒకసారి ప్రతి ఒక్కరూ వైద్యులను సంప్రదించి సలహాలు సూచనలు పొందాలని లేకుంటే కంటి సమస్యలు ఎదుర్కోక తప్పదని ఆమె పేర్కొన్నారు, తమ వద్ద నాణ్యత కలిగిన అద్దాలు, ఫ్రేమ్లు, కళ్ళలోని నలకలు, పురుగులు, మెటల్ పీసులు తీయడంతో పాటు కళ్ళు శుభ్రం చేయుట లాంటి సేవలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకురాలు అర్చన తెలిపారు, గ్రామాల ప్రజలు తమ ఐ కేర్ నందుకు విచ్చేసి ఉచిత కంప్యూటర్ కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమస్యలపై గర్జించిన నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్

**నెల్లూరు, మే 20, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నెల్లూరు జిల్లా జిల్లా వాకాడు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈరోజు వాకాడు ఆర్టీసీ డిపో వద్ద "డిమాండ్స్ డే" నిరసన హోరెత్తింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం చెంచలయ్య, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో వాకాడు డిపో అధ్యక్షులు ప్రశాంత్ కార్యదర్శి సంపత్ చైర్మన్ శ్రీనివాసులు గ్యారేజ్ అధ్యక్షులు సుదీర్ గ్యారేజీ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ గేట్ మీటింగ్లో కార్మిక నాయకులు ప్రభుత్వం ముందు కీలక డిమాండ్లు ఉంచారు. ముఖ్యంగా విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పెండింగ్లో ఉన్న 4 డీఏలు, అరియర్స్ వెంటనే విడుదల చేయాలని, మరియు పి ఆర్ సి నియమించి ఐఆర్ ( ఐ ఆర్ ) ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్త్రీ శక్తి బస్సుల్లో జీరో టికెట్ విధానాన్ని మార్చాలని, పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి




వస్తుందని తెలియజేశారు అదేవిధంగా రిటైర్డ్ అయిన చనిపోయిన సిబ్బందికి వెంటనే సెటిల్మెంట్ చేయాలి, ప్రయాణికులకు సరిపడ్డ కొత్త బస్సులను వెంటనే కొనుగోలు చేయాలి అన్ని క్యాటగిరిలో ఖాళీలు భర్తీ చేయాలి అని తెలియజేశారు లేనియెడల ఈనెల 26వ తేదీన విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ ప్రశాంత్ కార్యదర్శి సంపత్ చైర్మన్ శ్రీనివాసులు గ్యారేజ్ అధ్యక్షులు సుధీర్ గ్యారేజ్ కార్యదర్శి శ్రీనివాసులు మరియు నాయకులు సభ్యులు భారీ స్థాయిలో కార్మికులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

# విలేఖరులు కావలెను

http://www.janasamudram.com




జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..
9494184136